ప్రజల చెంతకే వైద్యసేవలు



దువ్వాడ యూపీహెచ్‌సీలో రోగులకు మందులు అందిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి, దామా సుబ్బారావు



రోగుల వివరాలు నమోదు చేస్తున్న సచివాలయ సిబ్బంది



నెల్లిముక్కు పీహెచ్‌సీలో నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యులు

- పలు ప్రాంతాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

కూర్మన్నపాలెం: పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందించాలనే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. జీవీఎంసీ 86వ వార్డు శ్రామికనగర్ యూపీహెచ్‌సీలో దువ్వాడ-01 ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పరిశీలించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దామా సుబ్బారావుతో కలిసి రోగులకు మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో యూపీహెచ్‌సీ పరిధిలోని 183 మందికి వైద్య సేవలు అందించారు.

- ఫకీర్‌తక్యా ఎస్సీ కాలనీ ఉర్దూ పాఠశాలలో కణితి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే నాగిరెడ్డి పరిశీలించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 207 మంది వైద్య సేవలను పొందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ తులసి, వార్డు అధ్యక్షుడు మెడికల్ బాబు, చేగొండి శ్రీనివాసరావు, బొడ్డ గోవింద్, పత్తిపాటి శ్రీనివాసరావు, మాటూరి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, ఇతర నాయకులు పాల్గొన్నారు.

నెల్లిముక్కు పీహెచ్‌సీలో 263మందికి వైద్యసేవలు

పెదగంట్యాడ: జీవీఎంసీ 76వ వార్డు పెదగంట్యాడ-1 సచివాలయ పరిధి బాలచెరువు, చినకోరాడ, బాబు జగ్జీవన్ రామ్ కాలనీ, బర్మా కాలనీ, డెయిరీ కాలనీలకు సంబంధించి, నెల్లిముక్కు పీహెచ్‌సీలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రారంభించారు. శిబిరంలో 263 మందికి 6గురు వైద్యులు సేవలు అందించారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ రమేష్‌బాబు, హేమలత, మానసిక వ్యాధి నిపుణులు సాయి ప్రశాంత్, ఎముకల డాక్టర్ గోవర్ధన్ రెడ్డి, నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ శైలజ రోగులను పరీక్షించి, మందులు అందించారు. అవసరమైన వారికి సిబ్బంది రక్తపరీక్షలు చేశారు. ఐదుగురిని శస్త్ర చికిత్సల కోసం కేజీహెచ్‌కు రిఫర్ చేశారు, కార్యక్రమంలో జెడ్సీ పి.సింహాచలం, ఏఎంహెచ్‌వో కిరణ్‌కుమార్, తనకాల సత్యనారాయణ, సీవో సూర్యనారాయణ వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

74వ వార్డులో 350 మందికి..

74వ వార్డు దయాల్‌నగర్-4 సచివాలయ పరిధిలో ప్రజలకు స్థానిక టీఎన్నార్ ఫంక్షన్ హాల్లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. 350 మందికి వైద్య పరీక్షలతో పాటు రక్త పరీక్షలు, ఇతర పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో జెడ్సీ సింహాచలం, వైద్యాధికారి మానస, 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు, ఏఎంహెచ్‌వో కిరణ్‌కుమార్, డీఈ ఎం అప్పారావు, మణికుమార్, శివ, ఎస్.వెంకటరావు, ఎస్.వై. నాయుడు తదితరులు పాల్గొన్నారు.



74వ వార్డులో మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి, కార్పొరేటర్ వంశీరెడ్డి



కణితి పీహెచ్‌సీ పరిధిలోని రోగులకు రక్త పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

క్లుప్తంగా

రామాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన



భూమిపూజ చేస్తున్న వరలక్ష్మి దంపతులు

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు పెదమడకలోని సీతారామాలయ పునర్నిర్మాణానికి కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, ప్రసాద్ దంపతులు భూమి పూజ చేశారు. కార్పొరేటర్ వరలక్ష్మి మాట్లాడుతూ అధునాతన రీతిలో ఆలయ నిర్మాణ పనులు చేపట్టేందుకు గ్రామస్తులు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు విందుల నారాయణరావు, అమరపిని గోవింద, విందుల వెంకటరమణ,బి. నాగేశ్వరరావు, అఖిల పక్షాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



పోలీసు అమరవీరుల గురించి వివరిస్తున్న సీఐ శ్రీనివాసరావు

కూర్మన్నపాలెం: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.సూర్యప్రకాశరావు నేతృత్వంలో నిర్వహించిన పోటీలను దువ్వాడ శాంతి భద్రతల సీఐ శ్రీనివాసరావు దగ్గరుండి పర్యవేక్షించారు. సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో అంతర్గత శాంతి భద్రతలను పర్యవేక్షించడంలో పోలీసుల పాత్ర అమోఘమన్నారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకుని నివాళులు అర్పించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ముగ్గురికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం అరుణ, పీడీ మన్నాజీ, మహిళా పోలీసులు జ్యోత్స్న, దివ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేశ ఆర్థిక ప్రగతికి కార్మిక శక్తి కీలకం



రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతున్న నాయకులు

కూర్మన్నపాలెం: దేశ ఆర్థిక ప్రగతికి కార్మిక శక్తి అత్యంత కీలకమని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు తెలిపారు. అటువంటి కార్మిక శక్తిని విస్మరించి, కేంద్ర ప్రభుత్వం తన ఇష్టానుసారం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకుంటూ పోవడం సరికాదన్నారు. కార్మికులను విస్మరించిన ఏ ప్రభుత్వం చరిత్రలో బాగు పడలేదన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో 986వ రోజు బుధవారం స్టీల్‌ప్లాంట్ ఈఎ స్ఎఫ్, ఈఆర్ఎస్, సేఫ్టీ, ఈఎండీ విభాగ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు సంస్థను కాపాడుకునేందుకు ప్రజలు ఆందోళన చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

విండ్‌బాల్ క్రికెట్ టోర్నీ విజేత 'ట్రోఫీ ఫైటర్స్'



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

పెదగంట్యాడ: వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని షైనింగ్ బ్లూస్ టీమ్ ఆర్గనైజర్ జెర్రిపోతుల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి నిర్వహించిన విండ్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో విజేతగా ట్రోఫీ ఫైటర్స్ నిలవగా ద్వితీయ స్థానంలో సీతానగరం స్టార్స్, తృతీయ స్థానంలో యారాడ యాదవ్ స్టార్స్ నిలిచారు. ప్రథమ బహుమతి కింద రూ.20వేలు నగదు, ట్రోఫీ, ద్వితీయ బహుమతి కింద రూ.12వేలు ట్రోఫీ, తృతీయ బహుమతి కింద రూ.8వేలు నగదు, ట్రోఫీని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్, డీసీఎంఎస్ మాజీ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రోజారాణి, నాయకులు మార్టుపూడి పరదేశి, అండిబోయిన లక్ష్మి, గొందేశి వెంకటరమణారెడ్డి, నక్క వెంకటరమణ, ఎండీ గౌస్, ఏకుల వెంకటేష్ గౌడ్, గొందేశి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌ఏలను నియమించుకోవాలి

రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఈఆర్వో సూచన



మాట్లాడుతున్న ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి లక్ష్మా రెడ్డి

గాజువాక: ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి డి. లక్ష్మారెడ్డి గాజువాక జీవీఎంసీ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీలు, రాజకీయ పక్షాలతో బుధవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ - 2024కు సంబంధించిన షెడ్యూల్‌ను సమావేశంలో పాల్గొన్న వారికి చదివి వినిపించారు. రేషనలైజేషన్ తర్వాత గాజువాక నియోజకవర్గంలోని 302 పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన భాగం పేరు, పోలింగ్ ఏరియా, పోలింగ్ స్టేషన్ వివరాలకు సంబంధించిన ప్రింటెడ్ కాపీలను సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. రేషనలైజేషన్ ప్రక్రియలో పాత పోలింగ్ కేంద్రం, కొత్త పోలింగ్ కేంద్రాల మధ్య అనుసంధానం తెలియజేసే జాబితాను రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేశారు. పోలింగ్ కేంద్రాలు మారిన కారణంగా ప్రతీ పోలింగ్ కేంద్రానికి బీఎల్‌ఏలను నియమించుకోవాలని రాజకీయ పార్టీలను కోరారు. కార్యక్రమంలో గాజువాక జోనల్ కమిషనర్ పి.సింహాచలం, గాజువాక, పెదగంట్యాడ తహసీల్దార్లు శ్రీవల్లి, రమాదేవి, హెచ్ డీటీలు త్రినాథ్, పద్మలత, అఖిలపక్ష నాయకుడు రంజిత్, నిఖిల్, ముత్యాలు, శంకర్, గోవిందు, అర్జున్, రమేష్, పల్లా రమణ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు

గౌరీ సేవా సంఘం నూతన భవనం ప్రారంభం



నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

పెదగంట్యాడ : జీవీఎంసీ 65వ వార్డు భానోజీతోట దరి బాపూజీనగర్‌లో గౌరీ సేవా సంఘం నూతన భవనాన్ని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గవర సామాజికవర్గం వారంతా ఒకే తాటిపై ఉండి తమ కార్యకలాపాలను విజయవంతంగా సాగించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, మాజీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, చింతలపూడి వెంకట్రామయ్య, కార్పొరేటర్లు బొడ్డు నర్సింహపాత్రుడు, తిప్పల వంశీరెడ్డి, పల్లా శ్రీనివాసరావు, కేంద్ర గౌరీ సేవా సంఘం మాజీ అధ్యక్షులు ఆడారి అప్పారావు, విల్లూరి పైడారావు, దాడి చిట్టిబాబు, లీడర్ ఎడిటర్ వి.వి.రమణమూర్తి, స్థానిక సంఘం నాయకులు సింహాచలం, దొడ్డి రమణ, మద్దాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణానికి వినతి

పెదగంట్యాడ: పెదగంట్యాడ జంక్షన్‌లో కల్వర్ట్ నిర్మించాలని 75వ వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు గొందేశి శ్రీనివాసరెడ్డి జోనల్ కమిషనర్ సింహాచలంను కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన్ను కలిసి, వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కల్వర్టు ఛిద్రం కావడంతో పాదచారులు, వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారని, నడుపూరుకు వెళ్లే ఆర్టీసీ బస్సులు మలుపు తిరగడం కష్టమవుతోందని పేర్కొన్నారు. వెంటనే కల్వర్టు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, పిట్టా రెడ్డి, వెంకటేష్, శ్రీను పాల్గొన్నారు.

దుర్గమ్మకు విశేష పూజలు

వాడవాడలా అన్న సమారాధనలు



మంగళపాలెంలో అన్న సమారాధనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి



దుర్గాదేవికి పూజలు చేస్తున్న ఎంపీ జీవీఎల్

అగనంపూడి: శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా 88వ వార్డు మంగళపాలెంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవిని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి దర్శించుకున్నారు. అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్, జేసీఎస్ అధ్యక్షుడు రామచంద్రరాజు, నాయకులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ జీవీఎల్

అక్కిరెడ్డిపాలెం: ఆటోనగర్‌లో వాసీవా ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గా దేవిని ఎంపీ జి.వి.ఎల్.నర్సింహారావు దర్శించుకున్నారు. అనంతరం వాసీవా ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో ఐలా కమిషనర్ జయచంద్ర, వాసీవా అధ్యక్షుడు సజ్జా పాండురంగ ప్రసాద్, కార్యదర్శి రాంప్రసాద్, ఐలా చైర్మన్ కె.సత్యనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ కొల్లి ఈశ్వరరావు, కార్యదర్శి చీకటి సత్యనారాయణ, బీజేపీ నాయకుడు కె.నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: 86వ వార్డు రాసాలమ్మ కాలనీలో ఏర్పాటు చేసిన అన్నసమారాధనను ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దామా సుబ్బారావు ప్రారంభించారు. పార్టీ వార్డు అధ్యక్షుడు వెలుగుల పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.